జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 24 | నవంబర్ | 2025 ♦ పేజీలు : 6





# మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క మహిళలకు ఇందిరమ్మ చీర పంపిణీ
- కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ
- బైపాస్ రోడ్డు లోని టీసీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గం లోని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని, మహిళల ఉన్నతికి పటిష్ట కార్యాచరణ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రూరల్ మండలం బైపాస రోడ్ లో టీసీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల సహాయ సంఘాల మహిళలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించామని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వం తరపున ఇందిరమ్మ చీరలు ఇంటింటికి వెళ్లి అందజేయాలని అన్నారు.గ్రామాల్లో అర్హులైన అందరికి తప్పకుండా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, ఏలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.పెట్రోల్ పంపు,సోలార్ విద్యుత్ ప్లాంట్,ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు

మిగతా 2 లో...



# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే రాగమయి
- 114మందికి 36 లక్షల చెక్కుల పంపిణీ



**సత్తుపల్లి నవంబర్23(ప్రజా జ్యోతి ):** నిరుపేదల అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం సత్తుపల్లి,వేంసూర్, పెనుబల్లి మండలానికి చెందిన 114 మంది కిరూ..35,79,500 లక్షల రూపాయల చెక్కులను ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలు అయ్యి ఉండి,కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేపించుకున్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమమైన ప్రజా పాలన అందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలన ఏర్పడిన అనతి కాలం లోనే ఎన్నో సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించారని, ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకం అందిందని నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమా ఆనంద్ బాబు, నీరజ ప్రభాకర్ చౌదరి, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా ,గొర్లబారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, యూనిస్, రామారావు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు ఉన్నారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్
- 46 డివిజన్లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక 46 డివిజన్ జూబ్లీ పురలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో శరత్ మాక్సిజన్ కంటే ఆసుపత్రి, శ్రీ సాయిరాం హాస్పిటల్స్, శ్రీ సాయి కేర్ డెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆహార అలవాట్లను సమీక్షించుకోవాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలి అని కోరారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లను అభినందించారు. దీనికి సహకరించిన హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది ప్రజలు వైద్య సదుపాయం పొందారు.కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని సదుద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, గతంలో కూడా చాలా సార్లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు.వ్యాధి తీవ్రతను బట్టి ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా హాస్పిటల్స్ నందు చేపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా హాస్పిటల్స్ సిబ్బంది, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగాండ్ల దీపక్ చౌదరి, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు నాలం సతీష్, సింగం అంజయ్య,తొగరు భాస్కర్, భోజడ్ల సత్యనారాయణ, దయ్యాల నాగేశ్వరరావు బాల్దే నాగేశ్వరరావు, కాటం కొమరయ్య, జెట్ట కృష్ణయ్య, కాటం యాదయ్య, ఎమ్మె రామకృష్ణ, గోనెల రవిశంకర్ కన్నం రమేష్, అల్లె సాయి కిరణ్, సుదగాని మల్లికార్జున్, గర్శకోటి నారాయణ,ఊటుకూరి ఆంజనేయులు,వేముల విజయ్, కర్రె వినోద్, కాసం శ్రీకాంత్, ఎరుకన బోయిన వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ మియా,కే సోజు వీరాచారి వెలిశాల వెంకటేశ్వర్లు, షేక్ నజీర్,షరీఫ్,మోటె జగదీష్,బచ్చసాయి, బండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఆధునిక, సాంకేతిక కాలంలోను కళలను బ్రతికించాలి

- జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి
- యువతరాన్ని భాగ స్వామ్యం చేసి సంస్కృతి, ఇతిహాసాలపై దృష్టి సారించాలి
- 100వ నెల నెలా - వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక నెల– నెలా వెన్నెల లాంటి కార్యక్రమాల్లో యువతరాన్ని భాగస్వామ్యం చేసి సంస్కృతి,ఇతిహాసాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో

మిగతా 2 లో...

## సింగరేణి మండలంలో ఘనంగా చీరల పంపిణీ కార్యక్రమం

♦ పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.



**కారేపల్లి, నవంబర్ 23, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పోలం పల్లి, భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఆయన సతీమణి లలితల చేతుల మీదుగా ఇందిరమ్మ మహిళా శక్తి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులను ఇందిరా కాంతి మహిళలు ఘనంగా శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడ్డ తర్వాత మహిళా అభివృద్దె ప్రత్యేక ద్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో గత ప్రభుత్వం ఇచ్చిన చీరల కంటే నాణ్యతతో కూడిన చేనేత చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది అలాగనే ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్, మహిళలకు రెండు వేల ఐదు వందలు జీవనోపాధి కొరకు ఇస్తూ మహిళా అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న మా ప్రభుత్వాన్ని మహిళలందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఏ. రమేష్ ఏపిఎం పి. వెంకటేశ్వర్లు, సిఐ ఎన్. సాగర్, ఎస్సై బి. గోపి, నాయకులుబానోత్ రామ్మూర్తి, మాజీ ఎంపీపీ బానోతు దేవల నాయక్, మాజీ ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరి నందరాజు, సింగరేణి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు సంతోష్ బానోతు హిరాలాల్, గుగులోతు భీముడు, మేదరి రాజా, గుగులోతు కృష్ణవేణి, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తేజావత్ లక్ష్మాకు నివాళులర్పించిన గ్రానైట్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



**తల్లాడ, నవంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):** ఆర్కే గ్రానైట్ అధినేత తేజావత్ లక్ష్మా ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆయన దశదిన కర్మ ఖమ్మం శ్రీనివాస్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ కిషన్, ఉపాధ్యక్షులు షేక్. నజీర్ పాషా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేసి వారిని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అభయనిచ్చారు. నివాళులర్పించిన వారిలో ఈసీ మెంబర్లు శ్రీకాంత్, దిలీప్, అంజి తదితరులు ఉన్నారు

## వెంకటాపురం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి:** తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం, ఆదివారం వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం, జరిగింది, ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ,రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి కాంగ్రెస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, మండల కెమిస్ట్రీ & డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి సి సి రమదేవి, గ్రామ దీపిక వెన్నపూస లక్ష్మి,వెంకటాపురం వి ఓ అధ్యక్షురాలు చెరుకుమల్లి నిర్మల, షేక్ భాగ్యమ్మ, జంగా శివలక్ష్మి మరియు, మేకల రమేష్, కుంపటి రమేష్, కుంపటి శ్రీనివాసరావు, కాటూరి మరియదాసు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. జిల్లాకు ఇప్పటివరకు నియోజకవర్గాల వారిగా,మండలాల వారిగా, గ్రామాల వారిగా ఉన్న ప్రత్యేక అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా,మండల, గ్రామ మహిళా సమాఖ్యలు, సెర్ప్ సిబ్బందిని సమన్వయం చేసుకొని చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని సూచించారు.పాలేరు నియోజక వర్గంలోని నాలుగు మండలాలలో అర్హులైన మహిళలు మొత్తం 53 వేల మందికి చీరెలు పంపిణీ సజావుగా జరిగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



క్యాంపు ఆఫీస్ ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వివరించారు. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని తెలిపారు.పండగ వాతావరణం లో పాలేరు నియోజకవర్గం లో చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పాలేరు నియోజకవర్గం లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగతికి తోడ్పుతుందని తెలిపారు.ఒక అన్న చెల్లెకు అందించే కానుకగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి అర్హులైన ప్రతి మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం రాబోవు కాలంలో మహిళల సంక్షేమం మరియు అభి వృద్ధికై అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ సన్యాసయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ హరినాథ్ బాబు, తహసీల్దార్లు రాంప్రసాద్, విల్సన్, వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## నేటి ఆధునిక, సాంకేతిక కాలంలోను కళలను బ్రతికించాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించిన 100వ నెల నెలా – వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,ప్రస్తుత సాంకేతక కాలంలోను మనుషులు ప్రదర్శించే కళలను బ్రతికించాలని అన్నారు.ఏఐ వీడియో జనరేషన్ లో కూడా ఖమ్మం కళలతో ఆలరిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.మొబైల్,టీవీలు వచ్చిన తర్వాత మన సంస్కృతి,మన ఇతిహాసాల నాటికలు పై దృష్టి తగ్గిపోతుందని, వాటి పరిరక్షణకు భవిష్యత్తులో మరింత మందిని భాగస్వామ్యం చేస్తూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఇతిహాసం తెలిసిన జనాభా అధికంగా ఉందని, దేశ ఇతిహాసాన్ని సంరక్షించే బాధ్యత కూడా మన పైన ఉందని అన్నారు.మొబైల్ ఫోన్ లో యూట్యూబ్,రీల్స్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని తగ్గించి, ప్రత్యేక్షంగా నిర్వహించే నెల–నెలా వెన్నెల వంటి కార్యక్రమాలకు మనతో పాటు మన ఇంటిలోని యువతరాన్ని కూడా తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు.కళలను ప్రోత్సహించాలని అందుకు ఖమ్మం శ్రీ భక్త రాందాసు కళాక్షేత్రాన్ని ఆధునికరించి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.కార్యక్రమానికి ముందు కలెక్టర్ అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పది సంవత్సరాలుగా నాటకాలను నిరంతరం నడిపిస్తూ నెల నెల వెన్నెల కార్యక్రమ నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. నెల నెల వెన్నెల పేరు బాగుందని ప్రశంసించారు. కీర్తిశేషులు నాగబత్తిని మాలతి జీవిత సాఫల్య పురస్కారాలను డివిఎస్ నారాయణ బీరెల్లి సత్యం కు కలెక్టర్ అందజేశారు.అనంతరం చైతన్య కళాభారతి సమర్పించి,ప్రదర్శించిన చీకటి పువ్వు నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ప్రారంభం నుండి పూర్తిగా నాటికను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తిలకించారు. కళాకారులు తమ కళా నైపుణ్యాన్ని





ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు.ఈ కార్యక్రమంలో నాగబత్తిని రవి,నాగబత్తిని రాజాచైతన్య, మోటమర్రి జగన్మోహన్ రావు, అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్, వేల్పుల విజేత, కోన జనార్దన్ రావు, కమర్తపు మురళి,రాపర్తి శరత్, ఈశ్వరప్రగడ రంగనాథ్, కళాభిమానులు,కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## తోండల గోపవరం లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనమల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం ప్రతిష్టాత్మకంగా తెలంగాణలో చేపట్టిన ఆడపడుచులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని మధిర మండలం తొండల గోపురం గ్రామపంచాయతీలో సి సి మురళి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్ర



మంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పాల్గొని ఆడపడుచులకు చీరల పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క మహిళా సాధికారత కోసం పరితపిస్తూ మహిళలు గౌరవంగా ఉండాలని కోరుకుంటున్నారని ఆ ఆలోచనలో భాగంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వివో వాసిరెడ్డి సుజాత ఎల్ ఉష చేబ్రోలు కృష్ణ వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు నరెడ్ల వెంకట రెడ్డి షేక్ ఖన్నం సాహెబ్ కాశి బోయిన శేషు కుమార్ వేల్పుల సత్యం సూర్యదేవర వెంకటేశ్వరరావు బొబ్బిళ్ళ వీర వెంకయ్య కాశి బోయిన నరసింహారావు వేల్పుల సాంబయ్య కాశి బోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల లో సిపిఎం పార్టీ సత్తా చాటాలి

- ♦ సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నంవెంకటేశ్వర రావు
- ♦ మధిర డివిజన్ కార్య దర్శి మడిపల్లి గోపాల రావు,



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** సిపిఎం పార్టీ నాయకుడు సామినేని రామారావు ను హత్య చేసిన దోషులను గుర్తించడంలో పోలీసులు విఫలం చెందారని హత్య జరిగి 24 రోజులు కావస్తున్న నేటికీ దోషులను పట్టుకోవడంలో పోలీసుల వైఫల్యం కొట్టవచ్చినట్లు కనపడుతుందని కేసును నీరు కార్చాలనే ఉద్దేశంతో పక్కదారి పట్టిస్తున్నారని హత్య చేసిన దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య భవనం నందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి నల్లమోతుల హనుమంతరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వరంగల్ బిసి డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని తుంగలో తొక్కి బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ దామాషా ప్రకారం ఎర్రుపాలెం మండలంలో కేటాయించకుండా బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు. మండలంలో 31 గ్రామ పంచాయతీ లకు గాను బీసీ రిజర్వేషన్ల ప్రకారం ఏడు నుండి ఎనిమిది గ్రామపంచాయతీలు బీసీలకు కేటాయించాల్సి ఉండగా ఐదు మాత్రమే బీసీలకు గ్రామ పంచాయతీ లను కేటాయించారని కావాలనే ఉద్దేశంతో బీసీలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.గత పంచాయతీ ఎన్నికలలో 7 గ్రామ పంచాయితీలు బీసీలకు కేటాయించగా ప్రస్తుత ఎన్నికలలో రెండు గ్రామపంచాయతీ లను తగ్గించి ఐదు మాత్రమే కేటాయించి గెలవలేని స్థానాలలో తన అనుయాయులకు అనుకూలంగా రిజర్వేషన్లను మార్పు చేశారని విమర్శించారు. తాము గెలవలేని గ్రామపంచాయతీలను తిరిగి మరల జనరల్ కు కేటాయించి బీసీలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.గతంలో జరిగిన పంచాయతీ లను జనరల్ లకు కేటాయించగా తిరిగి మరల ఆ కేటగిరీకి రిజర్వేషన్లు కేటాయించడం కావాలని చేసినట్లుగా కనపడుతుందని అన్నారు.అధికారులు పున: పరిశీలించి బీసీలకు అన్యాయం జరిగిన గ్రామపంచాయతీలలో రిజర్వేషన్లను మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో సిపిఎం పార్టీ తమ సత్తా చాటాలని కార్యకర్తలకు సూచించారు. కలిసి వచ్చే వారిని కలుపుకొని పోవాలని అన్ని స్థానాల్లో పోటీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు,సినియల్ నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, అంగొతు మంత్రియా,సుబ్బారెడ్డి,మండల కమిటి సభ్యులు దూదిగం బసవయ్య,షేక్ నాగుల మీరా,మేడగాని తిరుపతిరావు, షేక్ లాల, నాగులవంచ వెంకట రామయ్య,శాఖ కార్యదర్శులు కుడెల్లి నాగేశ్వరావు, కన్నేబోయిన శ్రీనివాసరావు, షేక్ పకిర్, గోధుమ వెంకటేశ్వరరావు,లగడపాటి అప్పారావు,గురవయ్య,సగ్గుర్తి వెంకట కృష్ణ,రామిశెట్టి కోటేశ్వరరావు, కుర్ర వెంకట రామయ్య, అనుమోలు కోటేశ్వరరావు, పోటేట్టి వెంకట నారాయణ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సంఘటనలే నా కథలకు ఆధారం బాల కవి పోతురాజు



**సత్తుపల్లి నవంబర్23(ప్రజా జ్యోతి)** నా కుటుంబ నేపథ్యం,సమాజంలో చూసిన సంఘటనల ఆధారంగా కథలు రాసానని, నాన్నే నాహీరో పుస్తకాన్ని రాసిన బాల కవి ఆవుల పోతురాజు అన్నాడు.తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాదు లో ఆదివారం జరిగిన కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం లో పోతురాజు బాల అతిథిగా పుస్తక రచయితగా పాల్గొని మాట్లాడారు. సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పోతురాజు మాట్లాడుతూ పేదరికంలో పుట్టిన తనకు సమాజంలోని సంఘటనలు కథలు రాసేలా ప్రోత్సహించాయని చెప్పారు.బాలల సాంస్కృతికోత్సవంలొ భాగంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో పుస్తకాలు రాసిన తొమ్మిది మంది బాల కవులలో ఒకరిగా ఖమ్మం జిల్లా,సత్తుపల్లి నుండి పోతురాజు పాల్గొని బాల కవుల సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పోతురాజు ను తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, జె.చెన్నయ్య,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రత్తిపాక మోహన్,నిర్వాహకులు గరిపెల్లి అశోక్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన రాజు, తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి వెంకటాచార్యులు పాల్గొన్నారు.

## సమాజ సేవకునికి సన్మానం



**మధిర, ప్రజాజ్యోతి :** మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకులు.మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ కు ఆదివారం సన్మానం చేశారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ,మాగి ముఖేష్ సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆయన సహకారంతో అనేక కుటుంబాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ ప్రతినిధులు మాగి ముఖేష్ ను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, స్వేరోస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని పేదల ఇళ్ల స్థలానికి ఇవ్వండి మధుబాబు

- ♦ 131 సర్వే భూమిని పరిశీలించిన మధుబాబు



**సత్తుపల్లి నవంబర్23(ప్రజా జ్యోతి)** నిత్యం బిజీగా ఉండే వ్యక్తి, తన గ్రామ ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపన, ఆయన నివసించే ప్రాంతం అభివృద్ధిలో ముందుండాలని ఆకాంక్ష, తాతల,తండ్రుల వారసత్వంతోనే,పేద ప్రజలకు సేవ చేయాలి అనే నినాదంతో ముందుకు నడిపిస్తున్న గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత, వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వారి వారసత్వంతో గ్రామ ప్రజలకు ఏ ఆటంకం లేకుండ, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునే వ్యక్తి మధుబాబు అనటానికి అతిశయోక్తి లేదు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో మధుబాబు ఆదివారం పంచాయతీ పరిధిలో ఉన్న 131 సర్వే నెంబర్ భూమి సుమారు 4 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. గత 2000 సంవత్సరాలు లో ఆర్డబ్ల్యూఎస్ ప్రాజెక్టు పెట్టి కొంతకాలం నడిపిన తర్వాత ఆ ప్రాజెక్ట్ ఉపయోగం లేకుండా,భూమి నిరుపయోగంగా ఉన్నది. గమనించిన ఆయన గ్రామంలో సుమారు 200 మందికి ఇంటి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తే మొదటగా ఆనందపడేది మా కుటుంబమేనని, నిరుపేదలకు అండగా ఉంటున్నామని ఇది కూడా ప్రభుత్వం తరపున చేస్తే ఇంకా బాగుంటుందని ఆయన తెలిపారు.

## అందరి వాడు సహజ కవి అందెశ్రీ

- ♦ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఆదివారం సహజ కవి అందే శ్రీ స్పూర్తి తో ప్రజలలో మమేక మై తెలంగాణ అస్తిత్వం, గౌరవాన్ని నిలుపుతూ మనం ముందుకు కదలాలని ప్రముఖ న్యూరో సర్జన్ ,డాక్టర్ జగదీష్ పిలుపునిచ్చారు. లంబాడీ హక్కుల పోరాట సమితి , వీర నారీమణుల ఆశయ సాధన సమితి, తెలంగాణ బహుజన జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ బద్రూ నాయక్ అధ్యక్షతన బీ కే బజార్ లో జరిగిన ప్రజా కవి, సహజ కవి అందెశ్రీ సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మంచి మనసు, మంచి మానవ సంబంధాలు సమాజంలో మనకు మంచి పేరును తీసుకొస్తా యన్నారు. మన కవి అందెశ్రీ అలాంటి వాడేనని, అందుకే ఆయన అందరి వాడు అయ్యారని తెలిపారు. లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ బద్రూ నాయక్ మాటాడుతూ పేదరికం లో పుట్టి , పేదరికం లోనే పెరిగి, ఆ పేదరికం లోనే చివరి శ్వాస తీసుకుంటూ ప్రతిక్షణం తెలంగాణ గానం , తెలంగాణ ప్రజల అస్తిత్వ పోరాటం చేసిన ప్రజా కవి, సహజ కవి అందెశ్రీ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఆయన గేయం సకల జనులకు ఏకం చేసిందని తెలిపారు. పామరుడు అయినా పండితుడు వలె గేయ రచనలతో పాటు తానే సొంతంగా గానం చేసిన అందెశ్రీ తెలంగాణ ఉద్యమకారులకు మాత్రమే కాకుండా సకల జనులకు ఆదర్శనీయుడని పేర్కొన్నారు.తొలుత అందెశ్రీ చిత్రపటం తో పాటు గద్దర్, బెల్లీ లలిత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, ఫాతిమా షేక్ ,సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు కూడా పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , అడ్వకేట్ ఎస్.కె .నజీమా,వివిధ సంఘాల నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు ,నకరికంటి సంజీవరావు , హనుమంతరావు , రిటైర్డ్ సీఐ నాగయ్య , రవీంద్ర నాయక్ ,మురళి నాయక్ , వీరన్న మహిళ నాయకురాలు భూక్య జ్యోతి ,ప్రమీల, ఝాన్సీ, కవిత, పి. లక్ష్మి, సుధా,మరియా,కోమలి,సుజాత,సునీత, నాగమణి, రాధిక తదితరులు పాల్గొనగా పమ్మి రవి ,పాగె వెంకన్న , కొమ్ము రమా ,జాంబవ గర్జన లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇల్లు



**వేంసూరు, నవంబర్ 23 ప్రజాజ్యోతి:** వేంసూరు మండలంలో భరణిపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం దాదాపు పూర్తయ్యాయి రేపు మాపో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి చే ప్రారంభం చేయాలనీ అధికారులు భావిస్తున్నారు. చాలా అందంగా ప్రారంబానికి సిద్ధంగా ఉన్న ఈ ఇందిరమ్మ ఇల్లు బీసీ కాలనిలో గుళ్లపూడి నర్సింహారావుది భరణిపాడు గ్రామంలో మరికొన్ని ఇందిరమ్మ ఇడ్ల కోసం చాలా మంది నిరుపేదలు ఎదురుచూస్తున్నారు రెండవ దశలో అయిన లేనివారికి కొత్త ఇండ్లు మంజూరు చేయాలనీ భావిస్తున్నారు.

## ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కాంగ్రెస్ పార్టీ కొత్త సారథులకు ఎంపీ రఘురాం రెడ్డి శుభాకాంక్షలు, అభినందనలు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లాల అధ్యక్షుల నియామకం పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా దేవీప్రసన్న, ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ, ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షుడిగా నాగండ్ల దీపక్ చౌదరి నియమితులవడంతో ఆదివారం ఓ ప్రకటనలో ఎంపీ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయపరుచుకుని క్షేత్రస్థాయిలోకి రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను మరింతగా తీసుకెళ్లాలని సూచించారు.

## ఎం.వెంకటాయపాలెంలో కాంగ్రెస్‌కు కొత్త ఊపు

- తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాల చేరిక...



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి:** పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.చేరిక సభలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కందుకూరి వెంకట్ నారాయణ, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగమణి, బేతంపూడి రాయుడు, నాగండ్ల ఉపేందర్, కొమ్ము వెంకన్న, కొమ్ము నాగయ్య, వడ్లమూడి భాస్కర్, మద్దెల నాగయ్య, బేతంపూడి మధు, రామగిరి సత్యం, పడియాల వెంకట్ నారాయణ, జంపయ్య, రాజు, సుందర్ రావుతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## ప్రచార జాతకు ఘనస్వాగతం పలకాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపు..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** నేడు కూసుమంచి వద్దకు చేరుకోనున్న ప్రచార జాతకు ఘన స్వాగతం పలకాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటిచ్చిన వెంకటరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ. సిపిఐ శతాబ్ది ఉత్సవాల విజయవంతానికై నల్లగొండ నుంచి బస్సు జాత ఖమ్మం నగరానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ జాతకు ఖమ్మం రూరల్ మండలంలోని సిపిఐ శాఖల నుంచి కామ్రేడ్స్ పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేయాలన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా శతాబ్ది వేడుకల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఇది ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి దక్కిన గౌరవంగా కొనియాడారు. కావున సిపిఐ శ్రేణులు ఊరు, వాడలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించి వేడుకకు కుటుంబ సభ్యులతో సహా కదలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్,సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, మున్సిపాలిటీ నాయకులు ఘనపరపు వీరయ్య, షాబాదు సైదిరెడ్డి, కోటా శ్రీనివాసరెడ్డి, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మనం ఎంచుకున్న రంగాలలో నిష్ణాతుల వ్వాలి
- వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటే విజయం సాధ్యం
- ఎస్ఆర్ & బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఎన్.సి.సి. డే వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని, ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి విద్యార్థి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఎస్ఆర్ & బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన ఎన్.సి.సి. డే వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎన్.సి.సి. డే వేడుకలలో పాల్గొని అద్భుతంగా నృత్య ప్రదర్శనలు చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 20 లక్షలకు పైగా యువత సభ్యత్వంతో ఎన్.సి.సి.సంస్థ పని చేస్తుందని,ఇందులో భాగస్వామ్యం కావడం విద్యార్థుల అదృష్టమని అన్నారు.క్రమశిక్షణ,దేశం గొప్పతనం,దేశానికి మనం ఎలా ఉపయోగపడాలి అనే భావన విద్యార్థులలో ఎన్.సి.సి.ప్రేరేపిస్తుందని, జీవితం ఉత్తమంగా గడిపేందుకు అవసరమైన జీవన నైపుణ్యాలు ఎన్.సి.సి. సంస్థ విద్యార్థులకు నేర్పిస్తుందని అన్నారు.విజయం కోసం మాత్రమే పని చేస్తే మంచి ఫలితాలు రావాలని, మనం చేసే ప్రతి పని అద్భుతంగా చేసినప్పుడు ఆటోమేటిక్ గా విజయవంతం అవుతామని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో 100 శాతం మనం ఎఫర్ట్ పెట్టాలని అన్నారు.వైఫల్యాలు లేకుండా గొప్ప స్థానానికి ఎదిగిన వ్యక్తులు మనకు సమాజంలో ఎవరూ కనబడరని,వైఫల్యాల నుంచి నేర్చుకున్న పాఠాలు సరి చేసుకుంటూ పని చేస్తే విజయం సాధిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని, దానిని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు.2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం వికసిత్ భారత్ కార్యక్రమం చేపట్టిందని, యువత తమ వద్ద అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే గొప్ప ఫలితాలు సాధిస్తారని కలెక్టర్ తెలిపారు.చిన్నతనం నుంచి ఒక మంచి ఐఏఎస్ కావాలని తన లక్ష్యాన్ని 5వ అటెంప్ట్ లో సాధించానని,నాలుగు సార్లు వైఫల్యం చెందిన నిరుత్సాహ పడకుండా చేసిన తప్పులను సరి చేసుకుంటూ లక్ష్యం వైపు ప్రయాణం కొనసాగించడం వల్లే ఆల్ ఇండియా టాపర్ వన్ గా సివిల్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించానని అన్నారు.వైఫల్యంతో జీవితం ముగిసిపోదని, ప్రతి వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుంటూ మన నైపుణ్యాలను ఇంప్రూవ్ చేసుకుంటూ పనిచేస్తే మంచి విజయం సాధిస్తామని అన్నారు. మనం ఎంచుకున్న రంగంలో నిష్ణాతులుగా తయారు కావాలని , తల్లి దండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో ఇతరులకు ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అంతకు ముందు విద్యార్థులు చేసిన సామాజిక ప్రదర్శనలు అందరిని ఆలోచనలు తట్టిలేపాయి. దేశభక్తి గీతాలతో చేసిన పలు రకాల నృతాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. కమాండెంట్ నవీన్ యాదవ్, ఎస్.కె. భద్ర, పలు విద్యాసంస్థ నిర్వాహకులు రవిమారుతి,పార్వతీ రెడ్డి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.






## మహిళల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం: కలెక్టర్ అనుదీప్

- పాలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం..
- 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర..





**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీలో మహిళలు ఆర్థికంగా బలపడితేనే కుటుంబాల ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల మహిళల కోసం సత్యనారాయణపురం బైపాస్ రోడ్డులోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి మహిళలకు చీరలు అందజేశారు.గ్రామీణ ప్రాంతాల్లోనే మొదటి విడతగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, 18 ఏళ్లు పూర్తి చేసిన ప్రతి మహిళకు చీర అందేలా ప్రభుత్వం భారీ స్థాయిలో పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. గ్రామాలలో అర్హులైన మహిళలందరికీ చీరలు అందజేయడంలో ఎలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వొద్దని అధికారులకు సూచించారు. చీరలను ఇంటింటికీ వెళ్లి అందించాలి అని స్పష్టం చేశారు.మహిళా సంఘాల కోసం కొత్త వ్యాపార అవకాశాలు మహిళల పురోగతికి ప్రభుత్వం పలు ఆర్థిక అవకాశాలను కల్పిస్తోందని కలెక్టర్ వివరించారు. పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, ఇందిరమ్మ క్యాంటీన్లు వంటి రంగాల్లో మహిళా సంఘాలకు అవకాశాలు అందజేస్తున్నామని తెలిపారు. మహిళల చేతిలో డబ్బు ఉంటే కుటుంబాల వ్యవస్థ బలపడుతుంది అని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం 53 వేల అర్హులైన మహిళలకు చీరల పంపిణీ సజావుగా జరగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.కోటిమంది మహిళలకు కోటి చీరలు. తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కోటిమంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా స్థిరపడేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో పాలేరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని వివరించారు. ఒక అన్న తన చెల్లికి ఇచ్చే కానుకలా ప్రభుత్వం మహిళలకు చీరలు అందిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, తహసీల్దార్లు రాంప్రసాద్, విల్సన్, వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేసి విద్యుత్ సంస్కరణల సర్కులర్ ఉపసంహరించుకోవాలి

- రైతు, కార్మిక సంఘాల సంయుక్త సమావేశం డిమాండ్
- గిట్టుబాటు ధరలు కల్పించాలని సోమ వారం వైరా లో రైతులు, కార్మికుల నిర సన




**వైరా ప్రజాజ్యోతి నవంబర్ 23:** కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అని, విద్యుత్ సంస్కరణల సర్కులర్ ఉపసంహరించుకోవాలి, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి అని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చ కార్మిక సంఘాల సమన్వయ కమిటీ దేశ వ్యాప్త నిరసన లో భాగంగా సోమవారం వైరా లో రైతులు కార్మికుల ప్రదర్శన జయప్రదం చేయాలని రైతు, కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది. ఆదివారం వైరా లో జరిగిన రైతు, కార్మిక సంఘాల సమావేశం లో రైతు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత దేశం లో బ్రిటిష్ కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి శుక్రవారం నుంచి అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు, లేబర్ కోడ్స్ అమలు వల కోట్లాది మంది కార్మికులు కనీస వేతనాలు, పని భద్రత కోల్పోవడం తోపాటు మహిళా కార్మికులతో రాత్రి పని చేయుచ్చ అవకాశం ఇస్తుందని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు, 2020 ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని , స్వామి నాధన్ కమీషన్ సిఫార్సులు అమలు, మద్దతు ధరలకు చట్టబద్దత కల్పించడం కోసం రైతులు, కార్మికులు ప్రదర్శనలు జయప్రదం చేయాలని కోరారు, పత్తి రైతులను ఆదుకోవాలి అందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు, రైతు, కార్మిక సమస్యలు పరిష్కారం కోసం దేశవ్యాప్త నిరసన లో భాగంగా నవంబర్ 24 వైరా లో ఉదయం 10 గంటలకు జరిగే రైతు కార్మిక సంఘాల నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె ఖాసిం, రైతు సంఘం పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, సిఐటియు పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, ఏఐటీయూసీ నాయకులు, బమిట్టపల్లి రాఘవరావు, బిఆర్ఎస్ కెవి నాయకులు రవి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, కొండా రామకృష్ణ,ఎస్ కె బిలాల్ తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులుకు సి యమ్ ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత



**వేంసూరు , నవంబర్ 23, ప్రజాజ్యోతి:** వేంసూరు మండలంలో లబ్ధిదారులుకు శాసనసభ్యులు మట్టా రాగమయి రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వేంసూరు మండలం కు చెందిన మొత్తం 29 మంది లబ్ధిదారులకు 11,54,500 రూపాయలు విలువ గల సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులు అందించారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణం కాపాడుకుందాం



**మధిర, ప్రజాజ్యోతి :** మధిర సాయి నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో గాదె గోపాల్ రెడ్డి సహకారంతో ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో సాయి నగర్ కాలనీ వాసులకు కి మొక్కలను అందించారు కాలనీ వాసులు ఉత్సాహంగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా కాలనీవాసి సరిమళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాలనీ వాసులు మొత్తం ఒక కమిటీ గా ఏర్పడి ప్రత్యేక శ్రద్ధతో సాయి నగర్ కాలనీ ని అభివృద్ధి చేసుకుంటున్నామని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణం సమతుల్యతను కాపాడుతూ పచ్చదనంతో స్వచ్ఛమైన వాతావరణాన్ని సాధించేందుకు ఈ మొక్కలు నాటే కార్యక్రమం ఎంత ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సరిమళ్ళా వెంకటేశ్వరరావు పొట్ట పింజర విజయరావు గాదె వెంకటరెడ్డి గాదె నరసింహారెడ్డి బొగ్గుల శ్రీనివాసరెడ్డి బొబ్బిళ్ళపాటి రమేష్‌బాబు మూల గుండ్ల నాగేశ్వరరావు తోమ్మంద్రు శ్రీనివాస్ కొర్రపాటి యోహాన్ రుద్రపోగు శ్రీనివాస్ శంకర్ లెనిన్ రవి గోపరాజు రాజేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీడు లో చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణ రెడ్డి



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వంగవీడు గ్రామంలోని మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణ రెడ్డి చీరల పంపిణీని ఆదివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అయిలూరి జనార్దన్ రెడ్డి , మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు , మాజీ సర్పంచ్ బొగ్గుల వీరారెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి దర్శి పాపారావు ,ధరావత్ రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిదుముల ఉమా పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్....



**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం 18వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త చిదుముల రామారావు భార్య ఉమా అనారోగ్యంతో మృతి చెందారు . విషయం తెలుసుకున్న భూక్య సురేష్ నాయక్ వారి స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పల్లెర్ల పండు, యాకోబు, కొంపల్లి మహేష్, మారబోయిన అజయ్ కుమార్, ఎన్నా బోయిన లక్ష్మీనారాయణ, వెంపటి వెంకన్న, బొడ్డు మల్లేశం, ఎన్నబోయిన నాగరాజు, కుటుంబరావు, కోటయ్య, అంజయ్య, పరమేష్, సాయి, భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యూరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా నేషనల్ హైవేస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉయ్యూరు యుగంధర్ తండ్రి ఉయ్యూరు సత్యనారాయణ దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. కార్యక్రమంలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు గంటా తిరుపతమ్మ





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మలుగుమాడు గ్రామంలో. మాజీ సర్పంచ్ సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు గంటా తిరుపతమ్మ ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్థానిక మహిళలకు చీరలను అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవిత స్థాయిని మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రయత్నాలు చేస్తోందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఆదర్శ పాఠశాలలో మహిళా అధ్యక్షురాలు నియామకం, విద్యార్థులకు ఏకరూప దుస్తులు కట్టించడం, ఆర్టీసీ బస్సుల కొనుగోలులో మహిళా సమాఖ్యల భాగస్వామ్యం, వడ్డీ రహిత రుణాలు, విద్యార్థుల వసతి మెస్ చార్జీల తగ్గింపు వంటి పథకాలు ఉన్నాయి. ఈ కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్థికంగా స్వావలంబి, సామాజికంగా బలపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆశీర్వదించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంటా శ్రీనివాసరావు ఈవో జిల్లేపల్లి వెంకటేశ్వరమ్మ ఈవో నెల్లూరు సునీత మాజీ సర్పంచ్ కటారపు బ్రహ్మయ్య రేళ్ళచర్ల శ్రీనివాసరావు మైలవరపు సత్యనారాయణ రేళ్ళచర్ల నరసింహారావు వంగూరు ప్రభాకర్ రావు తదితరులు మరియు స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు

# తల్లాడలో వనజీవి రామయ్య సినిమా షూటింగ్..

♦ కథాంశంలో తల్లాడ యువకులకు అవకాశం..



**తల్లాడ, నవంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):** పర్యావరణ హితం కోసం జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశం తల్లాడ మండల యువకులను వరించింది.వనజీవి రామయ్య బయోపిక్ కథాంశంతో ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ పతాకంపై ప్రముఖ సినీ హీరో బ్రహ్మజీ,నటి నాగమణి హీరో, హీరోయిన్లుగా దర్శకుడు వేముగంటి, ꢀనిర్మాత లింగంపల్లి చంద్రశేఖర్, సంగీత దర్శకుడు బల్లేపల్లి మెహన్, కెమెరామెన్ రమణ రాంబాబు సారథ్యంలో వనజీవి రామయ్య సినిమాను నిర్మిస్తున్నారు.విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం కృషి చేస్తూ వనజీవి రామయ్య ఆశయ సాధనలో మేము సైతమంటూ.. ముందుండే తల్లాడ మండలం అన్నారుగూడెంకు చెందిన దాసరి పద్మ స్మారక యువజన సమాఖ్య, మల్లవరంకు చెందిన దాసరి వీరభద్రరావు యూత్ క్లబ్ సభ్యులకు వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశాన్ని దర్శకుడు వేముగంటి,నిర్మాత చంద్రశేఖర్ కల్పించారు.ఖమ్మం నగరంలోని నేచర్ వ్యాలీ లో జరిగిన సినిమా షూటింగ్ లో భాగంగా పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీ, వనజీవి రామయ్య కు కలెక్టర్ ద్విచక్ర వాహనాన్నిబహుకరించే సన్నివేశాలను వీరితో చిత్రీకరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు దాసరి పద్మ స్మారక యువజన సమాఖ్య, దాసరి వీరభద్రరావు యూత్ క్లబ్ అధ్యక్షులు గుమ్మా నరేష్, దుగ్గిదేవర అజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగర అధ్యక్షులుగా నాగాండ్ల దీపక్ చౌదరి ని నియమించిన సందర్భంగా ఆదివారం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా మంత్రి వర్యులు నాగండ్ల దీపక్ చౌదరి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని పుటానితండ గ్రామపంచాయతీలో సిపిఎం పార్టీ ద్వారా మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, ఎస్ నవీన్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల నాయకులు, బానోతు నాగేశ్వరరావు, గుగలోతు కుమార్, చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు,సీఎం సహాయనిది చెక్కులను పుటాని తండా గ్రామానికి చెందిన అజ్మీర బుజ్జి, బానోత్ కిషన్ మంగ్య తండా గ్రామపంచాయతీకి చెందిన గుగలోతు సిరి, బానోతు రవి, 5మందికి మొత్తం ఒక లక్ష 6, వేల 5 వందలరూపాయలు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి, గుగులోతు హరి, గ్రామ నాయకులు అజ్మీర మాంగి, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కొడులను రద్దు చేయాలి.

♦ ధారావత్ సక్రు నాయక్.




**కారేపల్లి, నవంబర్ 23, ప్రజా జ్యోతి:** మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, టి యు సిఐ కారేపల్లి కామేపల్లి ఏరియా అధ్యక్షులు జోగానాగేశ్వరరావు, ధారావత్ సక్రు డిమాండ్ చేశారు. ఆదివారం సింగరేణి మండలం( టేకులగూడెం గ్రామంలో )జరిగిన టి యు సి ఐ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల సవరణ పేరుతో హడావుడిగా పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకొచ్చిన కార్మిక చట్టాల సవరణ జీవోను వెంటనే ఉపసంహరించుకోవలి, దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం త్యాగాలు ఆందోళనలో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసిపోయే విధంగా మోడీ ప్రభుత్వం పూనుకోవటం దుర్మార్గమైన చర్యని వారు అన్నారు ,కార్మిక అగ్ర జ్వాలాలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చిన మోడీ బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతోటే కేంద్రంలో ఉన్న కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు వేగవంతం చేశారని వారు విమర్శించారు ,దీనిలో భాగంగానే 29 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గమైన చర్యని వారు ఆరోపించారు, జారీ చేసిన జీవోలను వెంటనే ఉపసరించుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి యు సి ఐనాయకులు భూక్య రమేష్, బండారి కోటేష్, భద్రం, కేలోత్ రాజు, దశరథ్, ఏ అనిల్, బొర్ర వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జీవితం సేవకు స్ఫూర్తిదాయకం కమాండెంట్ పెదబాబు



**సత్తుపల్లి నవంబర్23(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల15వ బెటాలియన్ లో సత్యసాయి శతవర్ష దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెటాలియన్ కమాండెంట్ పెదబాబు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్యసాయి బాబా జీవితం స్ఫూర్తి దాయకమని, ఎంతోమంది నిరుపేదలకు సేవా కార్యక్రమాలు ద్వారా ఎన్నో మౌలిక వసతులు కల్పించారని, ఎందరో విద్య దానం చేశారని, ఆయన సేవలు అమోఘమని కొనియాడారు. ప్రపంచ దేశాలే ఆయన సేవకు ఫిదా అయ్యారని తెలిపారు. అనేకమందికి సేవలందించిన సాయిబాబా స్ఫూర్తితో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆయన బోధనల స్ఫూర్తితో ప్రేమ మార్గంలో పయనించాలని పేర్కొన్నారు. మానవసేవే,మాధవసేవ గా భావించి ప్రేమ, కరుణ, సేవా,సత్యం, ధర్మం, శాంతి , అహింస వంటి మానవ విలువలను ఆచరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని కొని ఆడారు. అనేకమందికి ఆయన ఆరాధ్య దైవం కావడం విశేషమని కొనియాడారు. 100వ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ దళాధిపతి పి.వేణుగోపాల్ రెడ్డి మరియు అర్ ఐ లు, ఆర్ ఎస్. ఐ లు , సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.



**కారేపల్లి, నవంబర్ 23, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని గుంపెళ్లగూడెం గ్రామానికి చెందిన తిప్పారపు వీరబాబు-రమాదేవి ల కుమార్తె ఐశ్వర్య-అవినాష్ ల వివాహ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట అజ్మీర వీరన్న, మంద రాము,చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఎర్రబెల్లి రాము, పాటమ్మ నాగేంద్రబాబు,అందే స్వామి తదితరులు ఉన్నారు.

## ఖమ్మంలో బిజీబిజీగా డాక్టర్ తుమ్మల యుగంధర్





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం నగరం, రఘునాథపాలెం మండలం పరిధిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ తుమ్మల యుగంధర్ బిజీబిజీగా గడిపారు. నగరంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.అదేవిధంగా కొత్తగా ప్రారంభమైన కేఫేలు,బ్యూటీ పార్లర్లను ప్రారంభించి, స్థానిక యువతకు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజలు వినిపించిన సమస్యలను స్వయంగా స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కార మార్గాలను సూచించిన యుగంధర్ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నారు. రఘునాథపాలెం మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హురాలికి ప్రయోజనం చేరేలా చూడాలని చెప్పారు.డాక్టర్ తుమ్మల యుగంధర్ తాజా పర్యటనలు,సేవా కార్యక్రమాలు ఖమ్మం ప్రజల్లో మంచి స్పందనను రాబడుతున్నాయి.

## సరళ మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి



**సత్తుపల్లి నవంబర్ 23 (ప్రజాజ్యోతి)** సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి ఆత్మీయులు గొట్టిపల్ల భాస్కర్ రావు వారి సతీమణి సరళ శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందినారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే రాగమయి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,ప్రసాద్, చింతలపాటి సత్యనారాయణ, గిరి,తోట సుజలా రాణి, యూనిస్ తదితరులు ఉన్నారు.